

చందుర్తి: తండ్రికి ఓటేయాలని ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక


కోనరావుపేట: నిమ్మపల్లి గ్రామంలో చల్మెడకు మద్దతుగా మహిళ ను ఓటును అభ్యర్థిస్తున్న నేతలు


వేములవాడ: చల్మెడకు మద్దతు తెలుపుతున్న ఎనుగంటి గౌడ సంఘం నాయకులు

# బీఆర్ఎస్‌కే మా మద్దతు..

- 'చల్మెడ' గెలుపే లక్ష్యంగా ప్రచారం
- ఇంటింటా తిరుగుతూ..ఓటును అభ్యర్థిస్తూ
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు


వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతిలతో పార్టీలో చేరిన కోనరావుపేట ముదిరాజ్ సంఘం నాయకులు

వేములవాడ, అక్టోబర్ 30: మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అంటూ పలు కుల సంఘాలు వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును ఆయన నివాసంలో కలిసి సోమవారం మద్దతు తెలిపాయి . చందుర్తి మండలం ఎనుగంటి గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు సత్తయ్య వారి కుల సంఘం సభ్యులతో కలిసి మద్దతు తెలిపారు. చింతల్‌ఠాణం గ్రామానికి చెందిన ఎస్సీ కుల సంఘం సభ్యులు కూడా మర్యాద పూర్వక కలిసి మద్దతు తెలిపారు. కోనరావుపేటకు చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి కూడా పార్టీలో చేరడమే కాకుండా తన మద్దతును ప్రకటించారు. వడ్డెర జిల్లా సంఘం అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక కలిసి వారి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్ రావు, పొన్నాల శ్రీనివాసరావు, కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సర్పంచ్‌లు లింగంపల్లి సత్తయ్య, రేగులపాటి రాణి, వైస్‌ఎంపీపీ ఆర్‌సీ రావు, నాయకులు బూర బాబు జీవన్ గౌడ్ ఉన్నారు.


**• తండ్రికి మద్దతుగా తనయ**

చందుర్తి,అక్టోబర్ 30: ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాం నియోజకవర్గంపై పూర్తి పట్టుంది మీ బాధలు మాకు తెలుసు ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసింది.. ఇంకా చేస్తుంది.. అంటూ వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టింది. నిస్వార్థ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తన తండ్రి పనిచేస్తున్నారని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని రామారావుపల్లె,కట్టలింగంపేట, లింగంపేట,కిష్టంపేట గ్రామా ల్లో విస్తృతంగా పర్యటించింది. సామాజిక వర్గాలతో పాటు మహిళా సంఘాలను యువతను కలిసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మెట్ట ప్రాంతమైన వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వివరించారు. రైతులు, కులవృత్తులు,వృద్ధులు, మహిళలకు ఎన్నో సం క్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రాజెక్టులతో వ్యవసాయ రంగాన్ని లాభాల బాట పట్టించారని రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా ప్రతి పల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు.ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు అంబేరి కల్పన,కమలాకర్ రావు ఉపసర్పంచ్ అడ్డగట్ల లావణ్య, గ్రామ శాఖఅధ్యక్షుడు గోజ్జిగారి సంజీవ్, ఏఎంసి డైరెక్టర్ కొమ్ము రమేశ్, నాయకులు అంబేరి నరేశ్, పకిడే గోపాల్, మోకినపల్లి దేవరాజ్, ఇస్మాయిల్, అడ్డగట్ల ఆనందం, పెద్ది గారి మహేశ్, నాయిని నాగరాజు, జువ్వాడి శేఖర్‌రావు, మారుపాక మధు, రామగిరి శ్రీనివాస్ లు ఉన్నారు.

• కోనరావుపేట, అక్టోబర్ 30: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపే లక్ష్యంగా గులాబీ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశారు. మండలంలోని నిమ్మపల్లి, వట్టిమల్ల, మరిమడ్ల గ్రా మాలతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, రైతుబంధు కమిటీ మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, సర్పంచ్‌లు మాట్ల అశోక్, స్వప్న, శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, గ్రామశాఖ అ ధ్యక్షుడు వరాల మల్లేశం, తిరుపతి, నేతలు దాదె మల్లేశం, కొమ్ము స్వప్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**• యువకులే పార్టీకి బలం..బలగం**

కోనరావుపేట, అక్టోబర్ 30: బీఆర్ఎస్‌కి యువకులే బలం, బలగమని యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏగ్లాస్‌పూర్ గ్రామంలో చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా యువకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను యువకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేయాలన్నారు. అలాగే రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతాయని ప్రతి ఒక్కరికి చెబుతూ ఓటును అభ్యర్థించాలన్నారు. వేములవాడ గడ్డ మీద బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు యువకలంతా ఐక్యతతో ముందుకుసాగాలని కోరారు. చల్మెడ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగసాని రమణారెడ్డి, చక్రాల వేణు, సీనియర్ నాయకులు మందాల శ్రీనివాస్, కాసర్ల రాజుపటేల్, రాస రత్నాకర్‌రెడ్డి, దయ్యాల శ్యామ్, యువకులు ఉన్నారు.


వేములవాడ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతు తెలుపుతున్న చింతల్ ఠాణం ఎస్సీ కాలనీవాసులు

## అండగా ఉంటా.. ఆదరించండి

- పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో చెల్మెడ


చందుర్తి : లింగంపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చెల్మెడ

చందుర్తి, అక్టోబర్ 30: అందరికీ అందుబాటులో ఉంటానని ఆదరించి అక్కున చేర్చుకోవాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తానని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గమనించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గ పరిస్థితి స్వరాష్ట్రంలో నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకోవాలని కోరారు. అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లుగా ప్రభుత్వం సమప్రాధాన్యత నిచ్చిందని వివరించారు. పల్లెల్లో అంతర్గత దారులు అనుబంధం గ్రామాలకు తారు రోడ్లు తాగునీటి సౌకర్యం పాఠశాలలో మౌలిక వసతులు నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు వంటి బృహత్తర కార్యక్రమాలకు పెద్దపీట వేశామని వివరిం చారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామని స్పష్టం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యకర్తలే తనకు బలమన్నారు. ఇక్కడ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ ,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, సర్పంచ్ దప్పుల లక్ష్మి, ఎంపీటీసీ పెగేర్ల రమేశ్ రావు, ఉప సర్పంచ్ ముకుందరావు గ్రామ శాఖ ,అధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు చిలువేరు రవి తదితరులు ఉన్నారు.

## అల్పహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట, అక్టోబర్ 30: విద్యార్థులు అల్పహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయిని మంజులాదేవి పేర్కొన్నారు. సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎస్ఎంసీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉదయం పూట ఆకలితో అలమటించకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడం సంతోషకర మన్నారు. 150 మంది విద్యార్థులు అల్పహారాన్ని తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎంసీ కమిటీ సభ్యులు ఉప్పుల అంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన గొల్లపల్లి గ్రామస్తులు


బీఆర్ఎస్‌లో చేరిన నేతలతో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

కోనరావుపేట, అక్టోబర్ 30: మండలంలోని కొలనూర్, గొల్లపల్లి ఒడ్డెర కులానికి చెందిన పలువురు నేతలు జవ్వాజి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఒడ్డెర సంఘం ఉపాధ్యాక్షుడు సూర రవి, దండు రాజు, శివరాత్రి రాజయ్య, బోదాసు రాములు, కోనరావుపేటకు ఒడ్డెర సంఘం నాయకులు, మర్తనపేట వాసి గుర్రం ప్రవీణ్‌రెడ్డిలకు చల్మెడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


మామిడిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం పాపారావు

కోనరావుపేట, అక్టోబర్ 30: మండలంలోని మామిడిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం పాపారావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐకేపీ సిబ్బందికి రైతులు సహకరించాలని సూచించారు. ఇక్కడ ఏపీఎం శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాంరెడ్డి, సీసీ రేణుక, సీఏలు నంద్యాడపు సాగర్, బడుగు మోషి, రైతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.